**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 18 జూన్, 2022.**

**శ్రీయుత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి వర్యులు,
ఆంధ్రప్రదేశ్.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర నాయకులు పి.మధు, ముఖ్యమంత్రిగారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.జయరాం,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలంలో దళిత, బలహీనవర్గాల రైతుల సాగులో ఉన్న నారాయణ పురం భూములను వారికే అప్పగించాలని కోరుతూ...**

**అయ్యా,**

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలంలోని చిలకపాలెం గ్రామం వద్ద నారాయణపురం రెవెన్యూ పరిధిలో ఉన్న సుమారు 200 ఎకరాల భూమిని తరతరాలుగా చిలకపాలెం గ్రామానికి చెందిన ఎస్సీ, బిసి కుటుంబాలకు చెందిన రైతులు సాగు చేసుకుంటున్నారు.

రెవెన్యూ రికార్డులలో 28 ఎకరాలు ఇనాము భూమిని మాత్రమే 1904వ సంవత్సరం ఇనాము దార్లు నుండి అందవరపు గోవిందరాజులు కుటుంబం కొనుగోలు చేసినట్లుగా ఉన్నది. మిగిలిన 171 ఎకరాల భూమి చిలకపాలెంకు చెందిన ఎస్సీ, బిసి రైతుల సాగులోనే ఉన్నట్లు రెవెన్యూ అడంగళ్‌లో 2005 వరకు రికార్డు ఉంది. అయితే రాజకీయ పలుకుబడిని ఉపయోగించి అందవరపు కుటుంబ వ్యక్తులు, కొంతమంది రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై అడంగళ్ నుండి రైతుల పేర్లను తొలగించి తమ పేర్లతో పాస్ పుస్తకాలు సృష్టించారు. రైతులకు అండగా ఉండవలసిన అధికారులు, పోలీసులు కబ్జాదారులకే కొమ్ము కాస్తున్నారు. తమ భూములను కాపాడాలని రైతులు 190 రోజులుగా నిరసనలు, నిరాహారదీక్షలు చేస్తూ ఎంఆర్ఓ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్నారు.

అయినా ఖాతరు చేయకుండా కబ్జాదారులు పోలీసుల అండతో ఆ భూముల్లో ఉన్న జీడి, టేకు, నీలగిరి తోటలను బుల్డోజర్లతో తొక్కించేశారు. అడ్డుకున్న రైతులను మహిళలు, పిల్లలు అన్న విచక్షణ లేకుండా సుమారు 100 మందిని అరెస్టు చేసి దూరప్రాంతాలలోని పోలీస్ స్టేషన్లకు తరలించారు. ప్రజలకు అండగా ఉండవలసిన అధికారులు దౌర్జన్యకారులకు కొమ్ము కాయడం సరైందికాదు.

ఈ ఘటనపై మీరు జోక్యం చేసుకుని సాగు చేసుకుంటున్న రైతులకే భూములు చెందేలా పట్టాలు ఇప్పించాలని, తొలగించిన తోటలకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దురాక్రమణలకు పాల్పడుతున్న రియల్‌ఎస్టేట్ వ్యాపారులపై, తప్పుడు పత్రాలను సృష్టించడానికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర నాయకులు